మార్పు కోసం ...
# మరో ఉదయం
జిల్లాల సమాహారం
TELUGU DAILY & NEWS CHANNEL
25 శనివారం, నవంబర్ 2023
పేజీలు :04



# అందరి వాడిగా అండగా ఉంటా

- చేవెళ్ల లో కాంగ్రెస్ జాతర..
- అడుగడుగునా భీమ్ భరత్ కు జన నీరాజనాలు.
- షాబాద్ మండలంలో జాతర లా ప్రచారం.
- కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు.
- అందరి వాడిగా అండగా ఉంటా.

2లో






మొదటి పేజీ తరువాయి

# అందరి వాడిగా అండగా ఉంటా

**చేవెళ్ల:నవంబర్24 (మరో ఉదయం):**

దోపిడీ దొరల రాజ్యానికి ముగింపు పలికి బీఅర్ఎస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని షాబాద్ మండలంలోని గ్రామాల్లో భీమ్ భరత్ ప్రచారం జాతర లా జరిగింది. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో చేవెళ్ల వెనకబడి పోయిందని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే గా ఉన్న కాలే యాదయ్య తన కుటుంబం సంక్షేమం తప్ప ప్రజల సక్షేమానికి పని చేయలేదని విమర్శించారు. బీఅర్ఎస్ పాలనలో పేదల భూములు ప్రభుత్వం గుంజుకుందని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. బీఅర్ఎస్, బీజేపీ రెండు తోడు దొంగలే అన్ని అన్నారు.ఎన్నికల్లో ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్య పెట్టేందుకు వస్తున్నారని వాటిని గమనించి అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రజలు బీఅర్ఎస్ పార్టీ ని నమ్మే పరిస్థితి లేదని గమనించి నీచ రాజకీయాలకు తెర తీశారని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణను చూసి బీఅర్ఎస్ ,బీజేపీ లకు చెమటలు పడుతున్నాయి అన్నారు.అన్ని సర్వే లల్లో కూడా రెండు పార్టీలు లకు తాము ఒడిపోతున్నమని













# బిఆర్ఎస్ జండా రాష్ట్రానికి అండ...

# గడప గడపకు ప్రచారంలో కార్పొరేటర్ ..

**కుత్బుల్లాపూర్, నవంబర్24 (మరో ఉదయం):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారికి మద్దతుగా ఈరోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 191 ఎన్టీఆర్ నగర్ కాలనీలలో 60 గజాలులో నిజాంపేట్ 7వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గారు గడప గడపకు(%ఋూ=శీ ఋూ=%) కాలనీ వాసులతో కలిసి ఈ నెల 30వ నవంబర్ పోలింగ్ తేదీ రోజు ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ లో 3వ వరుస సంఖ్య లోని కారు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని స్థానిక ప్రజలను కోరారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాలనీ సంక్షేమ అభివృద్ధికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారు ఎంతగానో తోడ్పాటును అందించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 7%ం%28వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, రాము యాదవ్, నాయకులు కూరాకుల రాము ,శ్రీనివాస్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి ,191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి సమక్షంలో

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన టీటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దూరి సాయి తులసీ...

**హైదరాబాద్:నవంబర్24 (మరో ఉదయం):**

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 129 – సూరారం డివిజన్లోని పలు కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి సమక్షంలో టీటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దూరి సాయి తులసీ తన పదవికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు మాట్లాడుతూ అభివృద్ధిలో అందరి మద్దతు ఉంటే మన ప్రాంతాన్ని శరవేగంగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జి.హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, వారాల వినోద్, కల్పన, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌కి

# బ్రహ్మరథం పట్టిన జనం

**జగద్గిరిగుట్ట: నవంబర్24 (మరో ఉదయం):**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్, ముగ్దుమ్ నగర్, పాలాలబస్తీ, రింగ్ బస్తీ, శ్రీనివాస్ నగర్, భగత్ సింగ్ మార్గ్, సీసల బస్తీ కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ గారు ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి, కూన శ్రీశైలం గౌడ్ గారికి మద్దతుగా నిలిచారుపేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులకు అండగా ఉంటామని అన్నారు. జగద్గిరిగుట్టకు బస్ డిపో తో పాటు జూనియర్ కాలేజ్ బస్తీ దావఖానలను తీసుకొస్తానని, బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పన కృషి చేస్తానని బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె శేఖర్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, నాయకులు మేకల సురేష్ రెడ్డి, అర్కల సుధా, మహేందర్, నరేష్ గౌడ్, వసుంధర, గండి రాజు యాదవ్, సిద్దిరాంరెడ్డి, మధు, అరుణారెడ్డి, అరుణ్, శ్రవణ్, రాజమణి, గీత, పరశురామ్, ముప్పిడి రవి, స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే కాల యాదయ్యకు తగిన

# గుణపాఠం చెబుతాం

**చేవెళ్ల: నవంబర్24 (మరో ఉదయం):**

ఎమ్మెల్యే కాల యాదయ్య పది సంవత్సరాలు పాలించి చేవెళ్ల నియోజకవర్గం వర్గానికి చేసింది తెచ్చింది ఏమి లేదని చించోలి పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాండురంగ రెడ్డి ఓ ప్రకటనలో ఆరోపించారు.చించోలి పేట్ గ్రామము కాల యాదయ్య సొంత గ్రామానికి కూడా కనీసం అభివృద్ధి చేయలేదు సొంత గ్రామంలో ఒక డబల్ బెడ్ రూమ్ కట్టేయలేదు ఒక దళితుడికి మూడెకరాల భూమి ఇయ్యలేదు ఒక దళిత బంధువులు రాలేదు బీసీ బందులు రాలేదు ఈ గ్రామంలో ఉన్న ఒక నిరుద్యోగి కూడా ఉద్యోగం రాలేదు. ఇష్టానుసారంగా కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ పై మాట్లాడుతున్నారు చేవెళ్ల నియోజకవర్గం కంపెనీలు వచ్చాయని కేటీ రామారావు కాలే చెప్తున్నారు కానీ సొంత గ్రామంలో ఒక్క నిరుద్యోగికి కూడా కనీసం ప్రైవేటు ఉద్యోగం పెట్టలేని ఎమ్మెల్యే కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు .సొంత గ్రామంలో ఎన్నో ఏళ్ల తరబడి పండించిన పంటను సాగు చేయడానికి సదులు చేయడానికి ఏర్పాటు చేసుకున్న అటువంటి దాతలు నుండి చేస్తున్నటువంటి కబ్జాల జాగాలను సొంత గ్రామస్తుల దగ్గర నుంచి గుంజుకున్న కాల యాదయ్యకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ ను తమ గ్రామం నుంచి ఈసారి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆయన పేర్కొన్నారు.



# –అవినీతిలో ప్రథమ స్థానం తెలంగాణదే..!

**-అవినీతిలో ప్రథమ స్థానం తెలంగాణదే..!**
**-కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి**
**-అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం**
**-దళిత ద్రోహి కెసిఆర్ కు బుద్ధి చెప్పండి**
**-ఇందిరా మీ ఆడబిడ్డ ఎమ్మెల్యే గా గెలిపించండి**
**-భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు...**
**-జన సంద్రంగా మారిన ధర్మ సాగర్..**
**-ఇందిరా గెలుపు ఖాయం**
**-ధర్మసాగర్ ర్యాలీలో పాల్గొన్న కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్**



**జనగామ నవంబర్24 (మరో ఉదయం):**

తెలంగాణలో నియంత పాలన కొనసాగిస్తూ దేశంలోనే జూటకోరు సిఎం కెసిఆర్ అని అవినీతిలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు.ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్య అతిథిగా కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎన్నడు చూడనంతగా జన సంద్రోహం కనపడింది ఇందులో పెద్ద ఎత్తున మహిళలు యువకులు నిరుద్యోగ యువతులు అధికంగా ర్యాలీలో పాల్గొనడం ఒక విశేషం ఈ కార్యక్రమం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ధర్మసాగర్ ర్యాలీ చూస్తే ఇందిరా గెలిచింది అన్నట్లుగా ఎటు చూసినా జనసంద్రంగా మారింది.ర్యాలీ అనంతరం రాఘవరెడ్డి మాట్లాడుతూ ,కర్ణాటక నుండి ధర్మసాగర్ కాంగ్రెస్ ర్యాలీకి వచ్చి ఇక్కడ స్టేషన్ ఘనపురం ప్రజలను అభ్యర్థి ఇందిరాను ఆశీర్వదించడానికి వచ్చిన కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ రావడం మేమంతా సంతోషంతో ఉన్నామని తెలిపారు.తెలంగాణలో కెసిఆర్ ను నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఈరోజు యువత రోడ్డున పడ్డారని ఎద్దేవ చేశారు ఏది ఆశించి తెలంగాణ తెచ్చుకున్నామో దానికి విరుద్ధంగా ముఖ్యమంత్రి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేకపోవటం సిగ్గుచేటని మండిపడ్డారు. తెలంగాణలో విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే వారి సమాధుల మీద నేడు కెసిఆర్ ప్రభుత్వం పునాదులు నిర్మించుకున్నారని కల్వకుంట్ల కుటుంబం బంగారు కుటుంబంగా మార్చుకున్నారని అన్నారు. మీరు ఎన్ని కుయుక్తులు పన్నిన తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని తెలిపారు. ఇందిర మాట్లాడుతూ, నేను ఇంతకుముందు ఓడిపోయాను మళ్లీ మీ ఆశీర్వాదం కోసం మీ ముందుకు వచ్చాను నేను ఏది ఆశించి రాజకీయానికి రాలేదు నాకు కావలసినంత ఉంది కేవలం మీకు సేవ చేయడం కోసం మాత్రమే వచ్చాను నన్ను ఆశీర్వదించి మీరు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీ అభివృద్ధి కోసం పాటు పడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.ముఖ్య అతిధులు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణలో కెసిఆర్ ప్రతి ఒక్కటి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయలేదు దళితులకు పేదవాళ్లకు మూడెకరాల భూమి ఇస్తానని ఇవ్వలేదు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వలేదు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి ఈరోజు మళ్లీ ఆయన ఎన్ని క లోకి వచ్చి నా కు ఓట్లేయమని ప్రజలను మరొకసారి మోసం చేస్తానని మీ ముందుకు వచ్చారు. వారిని చిత్తుచిత్తుగా ఓడించడమే కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం కర్ణాటకలో 6 గ్యారంటీలు అమల్లో ఉన్నాయని వాటిని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మొదటి సంతకం ఆ ఫైల్ మీదనే పెట్టడం జరుగుతుందని నేను హామీ ఇస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కర్ణాటక ఎంపీ చంద్రప్ప కర్ణాటక ఎమ్మెల్యే టీపీసీసీ ఉప అధ్యక్షులు బండారి శోభ రాణి తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ టి పి సి సి మాజీ సభ్యులు గంగారపు అమృతరావ్జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల జగదీష్ చంద్ర రెడ్డి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ రఘునాథపల్లి మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ మినుముల యాదవ రెడ్డి నీడిగొండ పి ఏ సి ఎస్ చైర్మన్ గంగిడి నర్సిరెడ్డి కడారిరవి పి ఏ సి ఎస్ డైరెక్టర్ భాస్కర్ ధర్మసాగర్ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ సీనియర్ నాయకులు బొడ్డు వసంత కుమార్ ఎంపీటీసీ మాజీ లక్ష్మి గ్రామ అధ్యక్షులు దుర్గయ్య రావుల వెంకటరెడ్డి మాచర్ల రవీందర్ వార్డు సభ్యులు మాచర్ల ఏలియా మాచర్ల ప్రవీణ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి అబ్రహం నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

